స్వీయ రక్షణకు కరాటే దోహదం

• మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

హాలియా, ఏప్రిల్ 13 : స్వీయ రక్షణకు కరాటే దోహద పడుతుందని, ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. ఆదివారం హాలియాలో కరాటే మాస్టర్ కందుల రమేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విక్టరీ చోటోఖాన్ కరాటే అకాడమీని భగత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు కరాటే నేర్చుకోవడం వల్ల వారిలో క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డె సతీశ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉర్లగొండ వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సురభి రాంబాబు, పాక్స్ మాజీ డైరెక్టర్ బొమ్మిశెట్టి ఆంజనేయులు, యూత్ పట్టణ అధ్యక్షుడు పగడోజు సైదాచారి, నాయకులు రెడ్డిపల్లి జానకిరాములు, మహేశ్, నాగరాజు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

• ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు శ్రీను

అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఉద్యమకారులు

నీలగిరి, ఏప్రిల్ 13 : తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకుడు సీమ శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను ఆదుకోవాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో వారం రోజులుగా చేపడుతున్న బస్సు యాత్ర ఆదివారం నల్లగొండ పట్టణానికి చెరుకుంది. ఈ సందర్భంగా క్లాక్‌టవర్ సెంటర్‌లోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు రూ. 25వేల ఫించన్‌తోపాటు 300 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలను అందించాలని కోరారు. హామీలు అమలు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముస్తఫా, నాయకులు మల్పరాజ్ శ్రీనివాస్, వెంకన్న, రమేశ్ పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న సంఘం నాయకులు

నకిరేకల్, ఏప్రిల్ 13 : టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం నకిరేకల్ పట్టణంలో సంఘం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, నకిరేకల్, శాలిగౌరారం, కేతేపల్లి మండలాల అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహమూర్తి, రాకేశ్‌కుమార్, శ్రీనివాస్, రవికుమార్, నాయకులు తిరుమలయ్య, కిశోర్, బాలాజి, సత్యనారాయణ, శంకర్ పాల్గొన్నారు.

మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి

• బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

మండల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ, ఏప్రిల్ 13: కేంద్రం ప్రభుత్వం బీపీ మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి బీసీలకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం బీపీ. మండల్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జ్వాలా, ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్, ఎస్సీ నాయుడు, దోనేటి శేఖర్, నక్క నాగరాజు, వంశీ, సైదులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల రికవరీ

బాధితులకు సెల్‌ఫోన్లు అందిస్తున్న ఎస్ఐ రామ్మూర్తి

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 13 : పలువురు బాధితులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేసి ఆదివారం వారికి అందించినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు బాధితులు తమ సెల్‌ఫోన్లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అందించినట్లు తెలిపారు.

అకాల వర్షం.. రైతులకు తీవ్ర నష్టం

శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్‌లో కొట్టుకుపోయిన ధాన్యాన్ని ఎత్తుకుంటున్న రైతు

శాలిగౌరారం : మాదారం కలాన్ గ్రామంలో నేలవాలిన మొక్కజొన్న

శాలిగౌరారం, ఏప్రిల్ 13 : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం కురిసిన అకాల వర్షంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పలు గ్రామాల్లో భారీ ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన కురిసింది. దాంతో మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో రైతుల ధాన్యం పూర్తిగా తడిసింది. రైతులు పట్టాలు కప్పినా భారీ వర్షానికి ధాన్యం కొట్టుకు పోయింది. దాంతో తాము నష్టపోయినట్లు రైతులు తెలిపారు. ఈదురు గాలులకు పలు గ్రామాల్లో నిమ్మతోటలు సైతం దెబ్బతిన్నాయి. మండలంలోని మాదారంలో ఈదురు గాలులకు ఇండ్ల పైకప్పులు లేచిపోయాయి. గ్రామంలోని రామసముద్రం కింద సాగు చేసిన సుమారు వేయి ఎకరాల్లో వరి, 40 ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట పూర్తిగా నేలమట్టమైనట్లు రైతులు తెలిపారు. అకాల వర్షానికి పంటనష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మామిడి సర్వయ్య డిమాండ్ చేశారు.

నకిరేకల్ మండలంలో..

నకిరేకల్ : ఈదురుగాలులకు కూలిన విద్యుత్ స్తంభం

నకిరేకల్ : మండలంలోని పాలెం, ఓగోడు, వల్లభాపురం, నడిగూడెం గ్రామాల్లో కురిసిన ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షానికి చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ తీగలు తెగి పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఓగోడు, వల్లభాపురం, నడిగూడెం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటా వేసిన 20 వేల బస్తాల ధాన్యం తడిసింది. పలు గ్రామాల్లో మామిడి చెట్లు విరిగిపడ్డాయి. మామిడి కాయలు, పిందెలు నేలరాలాయి. నకిరేకల్ పట్టణంలోని కడపర్తి రోడ్డు, మూసీరోడ్డు ప్రాంతాల్లో చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడడంతో పట్టణంలో దాదాపు 3 గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి

• ఆ పార్టీ నిడమనూరు మండల అధ్యక్షుడు సత్యపాల్



నిడమనూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిడమనూరు, ఏప్రిల్ 13 : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటి సత్యపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి మండల కేంద్రంలో సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సబ్బండ వర్గాల కోసం మాజీ సీఎం కేసీఆర్ పథకాలను అమలు చేశారన్నారు. రైతును రాజును చేశారని గుర్తు చేశారు. అందుకే ప్రజలు నేటికీ బీఆర్ఎస్ వెంటే ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బొల్లం రవియాదవ్, అన్నెబోయిన కొండల్, పెదమాం యాదయ్య, షేక్ సలీం పాషా, అల్లం శ్రీనివాస్, చిలుముల సంతోశ్‌కుమార్, బైరెడ్డి సత్యనారాయణరెడ్డి, చర్క నరేశ్, రాం అంజయ్యయాదవ్, మాచర్ల దాసు, గన్నెపాక లక్ష్మణ్, మండలి చిన్న లింగయ్య, నూనె ఉపేందర్, గోపు రమణారెడ్డి, చిత్రం జీవన్‌రావు, ఆదిమల్ల భాస్కర్ పాల్గొన్నారు.

భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీదే

గుర్రంపోడు : మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతిరావు

గుర్రంపోడ్ : మాజీ సీఎం కేసీఆర్ పదేళ్ల పాలన రాష్ట్రంలో స్వర్ణయుగమని, రాష్ట్ర ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచి పోయారని, భవిష్యత్‌లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన పోస్టర్లను ఆదివారం ఆయన మండలంలోని ఎల్లమోని గూడెంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యమ పార్టీకి 25 ఏండ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు తరలి రావాలని కోరారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో గులాబీజెండా ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మేకల వెంకట్‌రెడ్డి, కామల్ల రాములు, నాగులవంచ నాగేశ్వర్ రావు, ఇనుపాముల రామారావు, కూర బాల్‌రాజు, మేడి లింగయ్య, ఎండీ ఖాసీం, చాంద్‌పాషా, ఎండీ నజీర్, పుల్ల మోని సైదులు, నల్ల చిన్న శంకర్, ఎండీ ఇబ్రహీం, షేక్ షహీర్, షేక్ బడే సాబ్ పాల్గొన్నారు.

చండూరు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చండూరు, ఏప్రిల్ 13: చండూరు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఆదివారం వ్యవసాయ కమిటీ చైర్మన్‌గా దోటి నారాయణ, పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొని కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నారబోయిన రవి, మాజీ ఎంపీపీ పాలగోని సత్యం, నాయకులు ఓంకారం, చంద్రశేఖర్‌గౌడ్, దోటి సుజాతా వెంకటేశ్, కోడి శ్రీనివాసులు, జక్కటి అయిలయ్య, కావాలి ఆంజనేయులు, ఎండీ సుజావొద్దీన్, నలపరాజు సతీశ్, జాజుల అంజయ్య, బుజ్జి, గండూరి జనార్ధన్, నల్లగంటి మల్లేశ్ పాల్గొన్నారు.

రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దు

• వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

దుగ్గెపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

త్రిపురారం, ఏప్రిల్ 13: రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దుగ్గెపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం అశోక్, మాజీ ఎంపీపీ ధూళిపాల రామచంద్రయ్య, నాయకులు పెద్దిరెడ్డి నర్వోత్తమ్‌రెడ్డి, చిలుక మట్టారెడ్డి, శంకర్, సైదులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కిసాన్ సభ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

• రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ

ప్రచార జాతలో మాట్లాడుతున్న పశ్య పద్మ

మిర్యాలగూడ, ఏప్రిల్ 13: ఈ నెల 15,16,17 తేదీల్లో తమిళనాడు రాష్ట్రం నాగపట్టణంలో నిర్వహించే అఖిలభారత కిసాన్ సభ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాత ఆదివారం మిర్యాలగూడ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అఖిల భారత కిసాన్ సభ రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. పంటలకు మద్దతు ధరల గ్యారంటీ, రుణమాఫీ చట్టం చేయాలని, పంటల బీమా పథకాన్ని వర్తింప జేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభకు రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఎండీ.సయీద్, నాయకులు డి.లింగానాయక్, జిల్లా యాదగిరి, అంజనపల్లి రామలింగం, వల్లంపట్ల వెంకన్న, ఎర్రబోతు పద్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చందంపేట (దేవరకొండ) ఏప్రిల్ 13 : ట్రాక్టర్‌ను వెనుక నుంచి బైక్ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం దేవరకొండ పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన లింగాల వెంకులు (48) భార్యతో కలిసి బైక్‌పై దేవరకొండకు వచ్చాడు. పని ముగించుకొని బైక్‌పై స్వగ్రామానికి బయల్దేరాడు. దేవరకొండ పట్టణంలోని జంగాల కాలనీ సమీపంలో ముందుగా వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టాడు. దాంతో తీవ్రంగా గాయపడిన వెంకులు అక్కడిక్కడే మృతి చెందాడు. భార్య ఎల్లమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహులు తెలిపారు.

15న రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ రాక

నీలగిరి/కొండమల్లేపల్లి, ఏప్రిల్ 13 : రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్, సభ్యులు ఈ నెల 15న నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఆహార భద్రత చట్టం-2013 అమలు పరిశీలనలో భాగం గా కొండమల్లేపల్లి, దేవరకొండ మండలాల్లో వారు క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా మండలాల్లో మధ్యాహ్న భోజనం, రేషన్ దుకాణాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పీహెచ్‌సీలను తనిఖీ చేస్తారని తెలిపారు. సంబంధిత అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు.

పెట్రోల్‌ను అధికమొత్తంలో లూజ్ సేల్ చేస్తే చర్యలు

• ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రఘునందన్

మాల్, ఏప్రిల్ 13 : బంక్ యాజమాన్యాలు పెట్రోల్ బల్క్ లూజ్ సేల్స్ చేపట్టడం నిబంధనలకు వ్యతిరేకమని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. ఆదివారం మాల్ పట్టణంలోని పలు పెట్రోల్ బంకుల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని పెట్రోల్ బంకుల్లో డీజిల్, పెట్రోల్ డమ్ముల్లో పోస్తున్నారని, ఇంధనాన్ని విడిగా పెద్ద మొత్తంలో లూజు సేల్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీసాల్లో, డ్రమ్ముల్లో పెట్రోల్, డీజిల్‌ను తీసుకెళ్లిన వారు బ్లాక్‌లో అధిక ధరలకు అమ్ముతున్నారని అన్నారు. పెట్రోల్ విడిగా బాటిళ్లలో విక్రయించవద్దని సూచించారు.

డివైడర్‌ను ఢీకొట్టిన కారు.. పలువురికి గాయాలు

ప్రమాదానికి గురైన కారు

కేతేపల్లి, ఏప్రిల్ 13 : మండలంలోని ఇనుపాముల గ్రామ శివారులో 65వ నంబరు జాతీయ రహదారిపై ఆదివారం కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో పలువురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన చల్ల రఘురాములు, చల్ల అశోక్, దిలీప్ ఖమ్మంలో బంధువుల వివాహానికి హాజరయ్యేందుకు కారులో బయల్దేరారు. ఇనుపాముల వద్దకు రాగానే కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు.

కాంగ్రెస్ నాయకుడు వింజమూరి లక్ష్మణ్‌కు గులాబీ కండువా కప్పి, బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు

నీలగిరి, ఏప్రిల్ 13 : నల్లగొండలో ఆదివారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్, బీజేపీ నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. నల్లగొండ పట్టణంలోని 19వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు వింజమూరి లక్ష్మణ్ సులోచన, విప్లవకుమార్‌తోపాటు 120 కుటుంబాలు.. బీజేపీ పట్టణ కార్యదర్శి ప్రసాద్ రాథోడ్‌తోపాటు 40 కుటుంబాలు గులాబీ కండువా కప్పుకొన్నారు. అలాగే కాకుల కొండారం మాజీ ఎంపీటీసీ రాజుపేట మల్లేశంతోపాటు సుమారు 250 కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.

తెరా గోవర్ధన్ సేవలు చిరస్మరణీయం

• మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



గోవర్ధన్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్13 : మాజీ జడ్పీటీసీ దివంగత తెరా గోవర్ధన్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లో నిర్వహించిన గోవర్ధన్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని తెరా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ న్యాయవృత్తిని వదిలి 20 సంవత్సరాల పాటు రాజకీయాల్లో పనిచేసేన గోవర్ధన్‌రెడ్డి మండల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలతాధ్యక్షుడు వల్లపురెడ్డి, నాయకులు మునగాల అంజిరెడ్డి, బొడ్డుపలి మహేందర్, అర్వపల్లి నర్సింహ, ఎర్ర యాదగిరి, గోలి గిరి, రాయినబోయిన శ్రీనివాస్, సుధాకర్, గొర్ల వెంకటయ్య పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ



తాటికల్‌లో అంబేద్కర్, జ్యోతిరావ్ పూలే, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, ఏప్రిల్ 13 : మండలంలోని తాటికల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్, జ్యోతి రావ్ పూలే, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆదివారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆవిష్కరించారు. అనంతరం నకిరేకల్ పట్టణానికి చెందిన సీపీఎం నాయకురాలు కందాల ప్రమీల ఆనారోగ్యంతో బాధపడుతుండడంతో మాజీ ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నవీన్‌రావు, ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, యూత్ అధ్యక్షుడు పేర్ల కృష్ణ, మాజీ ఎంపీటీసీ గుర్రం గణేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

• ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

సదస్సులో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

రామగిరి, ఏప్రిల్ 13 : సమాజంలో అపసవ్య ధోరణులపై విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వెంకటేశు పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంత్యుత్సవాల సందర్భంగా ఆదివారం నిర్వహించిన '21వ శతాబ్దంలో సామాజిక న్యాయ పునః పరిశీలన' అంశంపై నిర్వహించిన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ మౌలిక లక్ష్యమైన స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం సాధనకు మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. జవాబుదారీ తనం, బాధ్యతతో కూడిన పాలనను అందించే ప్రభుత్వాలను ఎన్నుకోవడంలో విద్యావంతుల పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, డాక్టర్ కె. ప్రేమ్‌సాగర్, ఉత్సవాల కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి, డాక్టర్ మద్దిలేటి శ్రీదేవి,

అరుణ ప్రియ, డాక్టర్ కళ్యాణి, ప్రశాంతి పాల్గొన్నారు.

జలియన్‌వాలాబాగ్ అమరవీరులకు నివాళి

జలియన్‌వాలాబాగ్ అమరులకు నివాళులర్పిస్తున్న ఎంసీపీఐయూ నాయకులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 13: రౌలత్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ 1919 ఏప్రిల్ 13న పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో నిర్వహించిన సమావేశంలో బ్రిటీష్‌వారు జరిపిన కాల్పుల్లో అమరులైన వారికి ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య నాయకులు వస్కుల సైదమ్మ, మచ్చ సైదులు, భరత్, కిరణ్, ముత్తయ్య, జ్యోతి, రవి, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొండమల్లేపల్లి : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

కట్టంగూర్, ఏప్రిల్ 13 : మండలంలోని చిన్నపురి ఉన్నత పాఠశాలలో 1999-2000 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.పాపయ్య, ఉపాధ్యాయులు కొంక ప్రవీణ్, నర్సింహారెడ్డి, నాగేశ్వర్‌రావు, లూయిస్ మేరీ, శౌరమ్మ, శోభ, విమల, లలితలను శాలువాలు, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు శంకర్, పాండు, రామాచారి, శరత్, జాన్ పాల్, ప్రసన్న, రాణి పాల్గొన్నారు.

నీలాయగూడెం హైస్కూల్‌లో

త్రిపురారం : మండలంలోని నీలాయగూడెం జడ్పీహైస్కూల్‌లో 1991-92 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన గురువులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు విద్యాసాగర్, యోగానంద్, జాఫర్, వెంకటయ్య, నారాయణరెడ్డి, జాని మియా, కలిమెల నాగయ్య, గంగాధర్, సూర్యనారాయణ, పూర్వ విద్యార్థులు పామోజు వెంకటాచారి, ఒంటెద్దు శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, పుష్పలత, లీలావతి, శేఖర్, రవి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం మండంలోని కోల్‌ముంతల్‌పహాడ్‌లోని జనప్రియ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు పల్లా వెంకట్‌రెడ్డి, మురళి, బల్‌రె